వైభవంగా సీతారాముల కల్యాణం

- భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

నల్లగొండ ఆర్టీసీ కాలనీ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

గుడిపల్లిలోని భక్తాంజనేయస్వామి ఆలయంలో ఎమ్మెల్యే బాలూనాయక్‌ను సన్మానిస్తున్న గ్రామస్తులు

రామగిరి, ఏప్రిల్ 6: జిల్లా వ్యాప్తంగా శ్రీరామనవమి వేడుకలు ఆదివారం జిల్లా వ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అభిజిత్ లగ్నం శుభముహూర్తాన సీతారాముల కల్యాణాన్ని వైభవంగా జరిపించారు. భక్తులు వేలాదిగా తరలివచ్చి స్వామివారి కల్యాణాన్ని తిలకించారు. నల్లగొండలోని ఆర్టీసీ కాలనీ ఆంజనేయస్వామి ఆలయంలో నిర్వహించిన కల్యాణోత్సవంలో మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి హాజరై పూజలు చేశారు. ఆలయ మండపం నిర్మాణానికి, రైల్వే కాలనీ రామాలయ అభివృద్ధికి రూ. 1,00,116 చొప్పున విరాళం అందించారు. ఆయన వెంట బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు బొనగిరి దేవేందర్, నాయకులు కంచనపల్లి రవీందర్‌రావు, రావుల శ్రీనివాస్‌రెడ్డి, యాట జయప్రదరెడ్డి, రేగట్టె మహేందర్‌రెడ్డి, పొగాకు నాగరాజు, రవీందర్రచారి, శ్రీను ఉన్నారు.

కేతేపల్లి మండలం బండపాలెం గ్రామంలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో సీతారాముల కల్యాణోత్సవానికి మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

దేవరకొండ పట్టణంలోని కోదండరామాలయంలో ఆదివారం సీతారాముల కల్యాణోత్సవంలో మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాశ్‌గౌడ్, నాయకులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.


కేతేపల్లి : బండపాలెంలో సీతారాముల కల్యాణోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య


దేవరకొండలోని కోదండరామాలయంలో సీతారాముల కల్యాణోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

కేంద్రం ప్రారంభించారు.. కొనుగోళ్లు మరిచారు

- రెండు రోజుల క్రితం హడావిడిగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం
- నేటికీ ప్రారంభం కాని కొనుగోళ్లు
- ధాన్యం కుప్పలు పోసుకొని ఎదురు చూస్తున్న రైతులు

రెడ్డికాలనీలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో పది రోజులుగా ఉన్న రైతుల ధాన్యం రాసులు

నల్లగొండ రూరల్, ఏప్రిల్ 6: నల్లగొండ మండలంలోని పలు గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధికారులు రెండు రోజుల క్రితం హడావుడిగా ప్రారంభించారు. కానీ ఇప్పటి వరకు ధాన్యం కొనుగోళ్లు మాత్రం ప్రారంభించలేదు. దాంతో ఐకేపీ కేంద్రాలకు ధాన్యం తెచ్చి కుప్పలు పోసుకున్న రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం వాతావరణంలో మార్పులు చోటు చేసుకుంటుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

పలు గ్రామాల్లో ఇదే పరిస్థితి

నల్లగొండ మండలంలోని తొరగల్లు, దుప్పలపల్లి, చిన్నసూరారం, ఖాజీరామారం, కొత్తపల్లి, జి. చెన్నారం గ్రామాల్లో ఐకేపీతో పాటు పీఏసీఎస్, హాకా, ఎన్‌డీసీఎస్‌తో పాటు పలు రైతు సంఘాల దార్వా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. అధికారులు ఆయా గ్రామాల్లో హడావిడిగా కొబ్బరికాయలు కొట్టి మరీ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కానీ ధాన్యం కొనుగోళ్లు మాత్రం చేయడం లేదు. మండలంలోని రెడ్డి కాలనీలో 10 రోజులుగా రైతులు ధాన్యం తెచ్చి కుప్పలు పోస్తున్నారు. రోజు రోజుకు ధాన్యం కుప్పలు పెరిగిపోతున్నా ఇప్పటి వరకు కొనుగోళ్లు మాత్రం ప్రారంభిచలేదు. గత వానకాలంలో ఈ కొనుగోలు కేంద్రంలో పలు అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు వచ్చినా అధికారులు విచారణ చేపట్టడం గానీ, నిర్వాహకులపై చర్యలు తీసుకోవడం గానీ చేయలేదు. అధికారులు ఇప్పటికైన ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని రైతులు కోరుతున్నారు.

మేళ్లదుప్పలపల్లి ఐకేపీ కేంద్రంలో కొనుగోళ్లు ప్రారంభం కాక పోవడంతో ధాన్యం ఆరబోసుకున్న రైతులు

నేటి నుంచి పదో తరగతి స్పాట్

రామగిరి, ఏప్రిల్ 6: పదో తరగతి వార్షిక పరీక్ష పత్రాల మూల్యాంకనం సోమవారం నుంచి ప్రారంభం కానుంది. ఈ సారి జిల్లాకు 2,21,667మంది విద్యార్థుల జవాబు పత్రాలు వచ్చినట్లు విద్యాశాఖ అధికారులు వెల్లడించారు. స్పాట్ వాల్యూయేషన్ విధుల్లో 941మంది ఉపాధ్యాయులకు అవకాశం కల్పించారు. వీరికి ఇప్పటికే ఉత్తర్వులు అందజేయగా సోమవారం ఉదయం 8గంటలకు స్పాట్ సెంటర్‌లో రిపోర్టు చేయాలని జిల్లా పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ యూసుఫ్ షరీఫ్ సూచించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నల్లగొండ సిటీ, ఏప్రిల్ 6 : రోడ్డు విస్తరణ పనుల నేపథ్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనున్నట్లు ట్రాన్స్‌కో ఏడీఈ వేణుగోపాల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 6.30 నుంచి 7.30 గంటల వరకు సతీశ్‌నగర్, అన్సారీకాలనీ, డాక్టర్స్ కాలనీ, గొల్లగూడ ప్రాంతాల్లో, ఉదయం 6.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఎస్ఎస్-3 గొల్లగూడ ట్రాన్స్‌ఫార్మర్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు.

కార్మికుల హక్కుల కోసం సీఐటీయూ పోరాటం

- సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డబ్బికార్ మల్లేశ్

రణదివే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

మిర్యాలగూడ, ఏప్రిల్ 6: కార్మికుల హక్కుల కోసం పోరాడేది సీఐటీయూ మాత్రమేనని సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డబ్బికార్ మల్లేశ్ అన్నారు. బీటీ రణదివే 35వ వర్ధంతి సందర్భంగా ఆదివారం స్థానిక సివిల్ సప్లయ్ గోదాం వద్ద దివే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు తిరుపతి రామ్మూర్తి, గుణగంటి రామచంద్రన్, ముడావత్ రవినాయక్, వెంకట్ రెడ్డి, అంజన్‌రావు, బాలయ్య, వెంకటేశ్వర్లు, బాలకృష్ణ, అంజయ్య, సైదులు పాల్గొన్నారు.

బీటీ రణధీవే వర్ధంతి

రామగిరి : సీఐటీయూ వ్యవస్థాపకుడు బీటీ రణధీవే 35వ వర్ధంతిని ఆదివారం నల్లగొండలోని దొడ్డి కొమురయ్య భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి అయిలయ్య, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ పూలమాల వేసి నివాళులర్పించారు. రణధీవే సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు బాణాల పరిపూర్ణాచారి, పుచ్చకాయల నర్సిరెడ్డి, సత్యనారాయణ, వెంకన్న, వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

స్పందించిన అధికారులు.. రోడ్డెక్కిన ట్రాక్టర్

ట్రాక్టర్‌ను పంక్చర్ చేయించి వినియోగంలోకి తెచ్చిన అధికారులు

కొండమల్లేపల్లి, ఏప్రిల్ 6 : కొండమల్లేపల్లి మేజర్ గ్రామ పంచాయతీకి చెందిన ట్రాక్టర్‌కు పంక్చర్ కావడంతో మరమ్మతులు చేపట్టకుండా అధికారులు పక్కన పెట్టారు. ఈ విషయమై ఈ నెల 3న 'పంక్చర్ అయిందని.. పంచాయతీ ట్రాక్టర్‌ను పక్కన పడేశారు ' శీర్షికన నమస్తే తెలంగాణ మినీలో కథనం ప్రచురితమైంది. దాంతో స్పందించిన పంచాయతీ అధికారులు స్పందించారు. ఆదివారం గ్రామపంచాయతీ ట్రాక్టర్‌కు పంక్చర్ చేయించి చెత్త సేకరణకు వినియోగించారు. దాంతో లక్షలు వెచ్చించి కొనుగోలు చేసిన ట్రాక్టర్ తిరిగి ప్రజలకు ఉపయోగపడేందుకు సిద్ధమైంది.

పలు గ్రామాల్లో సన్నబియ్యం పంపిణీ

చందంపేట, ఏప్రిల్ 6 : నేరేడుగొమ్ము మండలంలోని కాచరాజుపల్లి, సుద్దబాయి తండా, చందంపేట మండలంలోని రేకుల గడ్డ, యాపలపాయతండా గ్రామాల్లో రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీని మాజీ ఎంపీపీ వాంకుణావత్ బిక్కునాయక్ ప్రారంభించారు. మాజీ సర్పంచ్ ఎడ్ల అంజయ్య, నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడికి రవీంద్రకుమార్ పరామర్శ

చందంపేట(దేవరకొండ), ఏప్రిల్ 6 : బీఆర్ఎస్ పార్టీ దేవరకొండ పట్టణ ఉపాధ్యక్షుడు చిత్రం ఏసోబు తల్లి దుర్గమ్మ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ ఆదివారం పట్టణంలోని 17వ వార్డులో ఉన్న దుర్గమ్మ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే వెంట నాయకులు చింతపల్లి సుభాశ్, బొడ్డుపల్లి కృష్ణ, పొట్ట మధు స్థానికులు ఉన్నారు.

కత్తితో దాడి.. వ్యక్తికి తీవ్ర గాయాలు

త్రిపురారం, ఏప్రిల్ 6: కత్తితో దాడి చేయడంతో వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన మండలంలోని కొణతాలపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కంపసాగర్ గ్రామపంచాయతీ పరిధిలోని కోమటిగూడెం గ్రామానికి చెందిన నూకల ఉపేందర్‌రెడ్డి శనివారం రాత్రి 8 గంటల సమయంలో తన స్నేహితుడు రాము, అతడి పిల్లలతో కలిసి కారులో నల్లగొండకు బయల్దేరాడు. కొణతాలపల్లి గ్రామ శివారులోని కల్లు అడ్డా వద్ద కొంతమంది గ్రామస్తులు కల్లు తాగుతూ రోడ్డుకు అడ్డంగా నిలబడి కారుకు దారి ఇవ్వలేదు. దాంతో ఉపేందర్ రెడ్డి కారు దిగి దారి ఇవ్వాలని వారిని అడగగా మాటామాటా పెరిగి కొణతాలపల్లి గ్రామానికి చెందిన జక్కుల సైదులు యాదవ్ కల్లు గీసే కత్తితో ఉపేందర్‌రెడ్డి, రాములపై దాడి చేశాడు. దాంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108వాహనంలో నల్లగొండకు తరలించగా ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయమై ఉపేందర్‌రెడ్డి భార్య కవిత త్రిపురారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ విషయమై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వై.ప్రసాద్ తెలిపారు.

ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యానికి సన్మానం

ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యాన్ని సన్మానిస్తున్న స్థానికులు

రామగిరి, ఏప్రిల్ 6: ఇటీవల ఎమ్మెల్సీగా ఎన్నికైన నెల్లికంటి సత్యంను ఆదివారం జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో పలువురు పట్టణ వాసులు, మిత్రులు ఘనంగా సన్మానించారు. ఆయన మిత్రులు కుంభం కృష్ణారెడ్డి, కట్ట వెంకట్‌రెడ్డి, గుర్రం వెంకట్‌రెడ్డి, పందుల భిక్షం, డాక్టర్ నరసింహాచారి, ప్రద్యుమ్నారెడ్డి, మేకల రవీందర్‌రెడ్డి, న్యాయవాది బొమ్మరబోయిన వెంకన్న, బరిగల నగేశ్, లింగారెడ్డి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, నాయకులు లొడంగి శ్రవణ్‌కుమార్, పబ్బు వీరస్వామి, మల్లేపల్లి ఆదిరెడ్డి పాల్గొన్నారు.

చెర్వుగుట్టులో కవి సమ్మేళనం

కవి రాధారపు భిక్షపతిని సన్మానిస్తున్న ట్రస్ట్ సభ్యులు

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 6 : మండలంలోని చెర్వుగట్టు గ్రామంలో సోమేశ్వర శివజ్ఞాన ట్రస్ట్ పీఠం ఆధ్వర్యంలో ఆదివారం కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ కవి సమ్మేళనంలో రెండు తెలుగు రాష్ట్రాల నుంచి వచ్చిన 67 మంది కవులు తమ కవితలను వినిపించారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయ కీర్తి పురస్కార గ్రహీత ఎన్‌వీ రఘువీర్ ప్రతాప్ ముఖ్య అతిథిగా పాల్గొని ఉత్తమ కవులను సన్మానించారు. కార్యక్రమంలో కవులు డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య, రాధారపు భిక్షపతి, పోతులపాటి అరుణ, పోతులపాటి రామలింగేశ్వర శర్మ, పిలువేరు లింగమూర్తి, పెందోట సోము, బండారు దానయ్య, అంజయ్య, ఆనంద్, భానుశ్రీ, సాగర్ల సత్తయ్య పాల్గొన్నారు.

పంచాయితీ ఉందని పిలిచి.. పదవి నుంచి తొలగించారు

- కాంగ్రెస్ పార్టీ ఆకారం గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు సైదులు ఆవేదన

శాలిగౌరారం, ఏప్రిల్ 6 : భూమి పంచాయితీ విషయమై మాట్లాడుకుందాం రమ్మని పిలిపించిన కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు తనను పార్టీ గ్రామశాఖ అధ్యక్ష పదవి నుంచి అన్యాయంగా తొలగించారని మండలంలోని ఆకారం గ్రామానికి చెందిన అయితగోని సైదులు ఆవేదన వ్యక్తం చేస్తూ వాట్సాప్‌లో పెట్టిన పోస్ట్ ప్రస్తుతం అన్ని గ్రూపుల్లో చక్కర్లు కొడుతున్నది. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో సైదులు మాట్లాడుతూ తాను పదేండ్లుగా కాంగ్రెస్ పార్టీ ఆకారం గ్రామశాఖ అధ్యక్షుడిగా పని చేస్తున్నట్లు చెప్పారు. పార్టీ అధికారంలో లేనప్పుడు తన సొంత డబ్బులతో పార్టీ కార్యకలాపాలు నిర్వహిస్తూ పార్టీ కార్యకర్తలను కాపాడుతూ వచ్చినట్లు తెలిపారు. అకారణంగా కాంగ్రెస్ మండలాధ్యక్షుడు తనను గ్రామశాఖ అధ్యక్ష పదవి నుంచి తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడిపై టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేలకు ఫిర్యాదు చేయనున్నట్లు పేర్కొన్నారు.

PUBLIC NOTICE

The general public are hereby informed that my client, Sri Aduru Rajendra Prasad & Others, have entered into an Oral Agreement of Sale in respect of agricultural land, in Survey No. 645ఆ1/1, admeasuring Acre 1-37 Guntas, situated at Pasnoor Village, Nampally Mandal, Nalgonda District, Telangana, and the land is bounded as follows: North: Land of Varsha Anjaiah; South: Land of Vazramma; **East:** Land of Narshimaha and Road ; and on **West:** Canal and Road. The above said land is being purchased from **Sri Varsha Venkataiah, S/o Late Varsha Narsimha,** aged about 53 years, residing at H.No. 6-87, Nampally, Nampally Mandal, Nalgonda District, Telangana, who is the absolute owner of the said land by virtue of **Passbook/Title Deed No. T28210201102.** If any person(s), party(ies), and/or entity(ies) is/are having any claim/s, objection/s, interest/s, or dispute/s in respect of the above said land and/or any proposed transaction/s, all of they are hereby called upon to inform the same to undersigned, within **seven (7) days** from date of instant publication of this notice, failing which it shall be deemed that there are no such claims, and my client/s shall proceed to registration of sale deed of the said land. Any claims made thereafter shall be deemed as null and void, and shall be at their own risk and responsibility of such claim/s.

Sd/- **M. MANOJ KUMAR**
Advocate
3-5-1097, 1st Floor, lane beside HP Petrol Bunk, Opp: Blood Bank, (IPM), Narayanguda, Hyderabad -029.
(M): +91-8074373324, +91-9440833888

పేదలు సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే బాలూనాయక్


సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బాలూనాయక్

పెద్దఅడిశర్లపల్లి, ఏప్రిల్ 6 : పేద ప్రజలకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బాలూనాయక్ అన్నారు. ఆదివారం గుడిపల్లి మండల కేంద్రంలో రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఆరు గ్యారంటీలను త్వరలో అమలు చేస్తామన్నారు. అనంతరం శివాలయంలో జరిగిన సీతారాముల కల్యాణంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ పద్మ, డిప్యూటీ తాసీల్దార్ విజయ, మాజీ ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి, నాయకులు తేరా సత్యనారాయణరెడ్డి, సతీశ్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శీలం శేఖర్‌రెడ్డి, చంద్రారెడ్డి, రుక్మారెడ్డి, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ముగిసిన ఎన్ఎస్ఎస్ శిబిరం

వలంటీర్లకు సర్టిఫికెట్లు అందిస్తున్న ప్రిన్సిపాల్ బెల్లి యాదయ్య, హైకోర్టు అడ్వకేట్ విప్లవ్‌కుమార్

నకిరేకల్, ఏప్రిల్ 6 : మండలంలోని ఓగోడు గ్రామంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నకిరేకల్ ఎన్ఎస్ఎస్ వలంటీర్లు వారంరోజుల పాటు నిర్వహించిన ప్రత్యేక సేవా శిబిరం ఆదివారం ముగిసింది. ఈ సందర్భంగా శిబిరంలో ప్రతిభ కనబర్చిన వలంటీర్లకు హైకోర్టు అడ్వకేట్ ఎం. విప్లవ్‌కుమార్, ఉద్యానవన అధికారి ఆర్. విద్యాసాగర్ ప్రశంసాపత్రాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సామాజిక సేవను అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బెల్లి యాదయ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి హరిత, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

నాగార్జునసాగర్ ఎర్త్ డ్యామ్ వెంట అగ్ని ప్రమాదం

సాగర్ ఎర్త్‌డ్యామ్ వెంట చెలరేగిన మంటలు

నందికొండ, ఏప్రిల్ 6 : నాగార్జునసాగర్ ప్రధాన డ్యామ్ ఎడమ వైపున శంకుస్థాపన పిల్లర్ వెంట ఏర్పాటు చేసిన ఎర్త్ డ్యామ్ వద్ద ఆదివారం మధ్యాహ్నం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఎండు గడ్డి తగలబడుతూ 300 మీటర్ల మేర మంటలు వ్యాపించాయి. మంటల్లో సీసీ కెమెరా, విద్యుత్ వైర్లు కాలిపోయాయి. డ్యామ్, ఎన్ఎస్‌పీ, జెన్‌కో, ఎస్పీఎఫ్, పోలీసులు 3గంటల పాటు శ్రమించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ఎండాకాలంలో ఇప్పటికి మూడు సార్లు అగ్ని ప్రమాదాలు జరిగాయి.నెల క్రితం ఒకసారి, 20 రోజుల కింద మరోసారి ఎర్త్ డ్యామ్ వెంట మంటలు చెలరేగాయి. ఇది మూడోసారి కావడం గమనార్హం. ఎర్త్ డ్యామ్ వెంట పిచ్చి మొక్కలు, గడ్డి పెరుగకుండా ఎన్నెస్పీ సిబ్బంది ఎప్పటికప్పుడు నిర్వహణ చేపట్టాల్సి ఉండగా.. వారు పట్టించుకోవడం లేదు. గతంలో ఎర్త్ డ్యామ్ వెంట కార్పెట్ గడ్డిని ఏర్పాటు చేశారు. ఎన్ఎస్‌పీ వారు నిర్వహణ సరిగా చేపట్టకపోవడంతో కార్పెట్ గడ్డి పూర్తిగా ఎండిపోయి పిచ్చి గడ్డి పెరిగిపోయింది. దాంతో తరుచూ అగ్ని ప్రమాదాలు జరుగుతున్నాయని ఎన్ఎస్‌పీ విశ్రాంత ఇంజినీర్లు పేర్కొంటున్నారు.

క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు

విజేతలకు బహుమతులు అందిస్తున్న పాల్వాయి వెంకటేశ్వర్లు

పెద్దఅడిశర్లపల్లి, ఏప్రిల్ 6 : మండలంలోని అంగడిపేటస్టేజీ వద్ద మారెమ్మ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఆదివారంతో ముగిసింది. విజేతలకు సూర్య ఆస్పత్రి ఎండీ పాల్వాయి వెంకటేశ్వర్లు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించి ఈ ప్రాంతానికి పేరు తేవాలని కోరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ తెరా మణిపాల్‌రెడ్డి, ముచ్చర్ల శ్రీకాంత్, బాలాజీ, బొల్లు సత్యనారాయణ, గోవిందు, వడ్లపల్లి శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

మండుటెండలో నీడ కరువు

- చండూరు చౌరస్తాలో బస్‌షెల్టర్ లేక ఇబ్బందులు
- వేసవిలో తీవ్ర అవస్థలు పడుతున్న ప్రయాణికులు

బస్‌షెల్టర్ లేకపోవడంతో ఎండలో బస్సు కోసం ఎదురు చూస్తున్న ప్రయాణికులు

చండూరు, ఏప్రిల్ 6 : చండూరు మండల కేంద్రంలోని చౌరస్తాలో బస్ షెల్టర్ లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చండూరు నుంచి కనగల్-నల్లగొండ, మాల్-మర్రిగూడ రూట్లలో వెళ్లే వారు ఆర్టీసీ బస్సుల కోసం చౌరస్తాలో వేచి ఉంటున్నారు. చాలా మంది ఉపాధ్యాయులు, ఎంపీడీఓ, తాసీల్దార్ కార్యాలయాల సిబ్బంది, ప్రభుత్వ పాఠశాల, కళాశాల విద్యార్థులు, ఆయా కార్యాలయాలకు వచ్చి వెళ్లే గ్రామీణ ప్రజలు ఎక్కువగా చౌరస్తా వద్దే బస్సులు ఎక్కుతుంటారు. మండల కేంద్రంలో ఉన్న బస్టాండ్ చౌరస్తాకు సుమారు అర కిలోమీటరు దూరంలో ఉంటుంది. ప్రజలు అంతదూరం వెళ్లి బస్టాండ్‌లో బస్సు ఎక్కి పోలేక, చౌరస్తాలోనే నిల్చుంటున్నారు. ప్రస్తుతం వేసవి కావడంతో ఎర్రటి ఎండలో కనీసం నీడ లేక పోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ముసలివారు, పిల్లలు మరీ అవస్థలు పడుతున్నారు.

రోడ్డు వెడల్పుతో షెల్టర్ కూల్చివేత

గతంలో చండూరు చౌరస్తాలో బస్‌షెల్టర్ ఉండేది. కానీ రోడ్డు వెడల్పులో భాగంగా దానిని కూల్చి వేశారు. ఆతరువాత కొత్తది నిర్మించక పోవడంతో ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ బస్సుల కోసం ఎదురు చూడాల్సి వస్తున్నదని ప్రయాణికులు వాపోతున్నారు. అధికారులు బస్ షెల్టర్ నిర్మించాలని స్థానికులు, ప్రయాణికులు కోరుతున్నారు.

బైక్‌ను కారు ఢీకొని వ్యక్తికి గాయాలు

కేతేపల్లి, ఏప్రిల్ 6 : రోడ్డు దాటుతున్న బైక్‌ను కారు ఢీకొట్టడంతో వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన మండల కేంద్రంలో ఆదివారం చోటుచేసుకుంది. మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన షేక్ ఇమామ్ సొంత పనిమీద బైక్‌పై మండల కేంద్రానికి వచ్చాడు. స్థానిక ఎస్సీకాలనీ సమీపంలో జాతీయరహదారిపై జంక్షన్ దాటి వెళుతుండగా హైదరాబాద్ వైపు వెళుతున్న కారు బైక్‌ను ఢీకొట్టింది. ప్రమాదంలో ఇమామ్ ఎడమ కాలు పూర్తిగా విరిగిపోయింది. క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం సూర్యాపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించారు.

రైతుల ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తాం

- ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి

నిడమనూరు, ఏప్రిల్ 6 : రైతులు పండించిన పూర్తి స్థాయి ధాన్యాన్ని కొనుగోలు చేసి మద్దతు ధర అందిస్తామని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళారుల బారిన పడి రైతులు నష్టపోకుండా ప్రభుత్వమే ధాన్యాన్ని కొనుగోలు చేసి మద్దత ధర, సన్నాలకు బోనస్ అందిస్తుందన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం, అసిస్టెంట్ రిజిస్ట్రార్ మురళి, ఎంపీడీఓ బోనగిరి రమేశ్, పీఏసీఎస్ చైర్మన్ విరిగినేని అంజయ్య, వైస్ చైర్మన్ సురుగురు శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కార్యదర్శి టి.చందర్‌రావు, పీఏసీఎస్ వేతన కార్యదర్శి బుచ్చాల జానయ్యగౌడ్, నాయకులు పాల్గొన్నారు.

అన్ని రకాల ధాన్యాన్ని మిల్లర్లు కొనుగోలు చేయాలి

- రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు

రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకుంటున్న వీరేపల్లి వెంకటేశ్వర్లు

మిర్యాలగూడ, ఏప్రిల్ 6: రైతులు తీసుకొచ్చిన అన్ని రకాల ధాన్యాన్ని మిల్లర్లు కొనుగోలు చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఆదివారం పలు రైస్ మిల్లులను ఆయన సందర్శించి రైతుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాసంగి సీజన్‌లో రైతులు అత్యధికంగా సన్న రకం ధాన్యాన్ని పండించారన్నారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యం కొనుగోలు చేయకుండా మిల్లర్లు పలు సాకులు చూపుతున్నారని ఆరోపించారు. ధాన్యం పచ్చిగా ఉన్నా, పచ్చ గింజలు ఉన్నా కొనుగోలు చేయడం లేదన్నారు. హెచ్ఎంటీ